# పెన్ పవర్

9th - HAPPY - ANNIVERSARY

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 సంచిక : 303 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 15 జూలై 2024 వెల : 5/-రూ॥

VOLUME :10 ISSUE : 303 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 15 JULY 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# కశ్మీర్ ఫైల్స్ తరహాలో విశాఖ ఫైల్స్ విడుదల చేస్తాం

**విశాఖలో భారీ ఎత్తున భూ అక్రమాలు జరిగాయన్న భీమిలి ఎమ్మెల్యే గంటా**

**ఇందులో చాలామంది ఉన్నారని వెల్లడి, ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని స్పష్టీకరణ**



**పెన్ పవర్ డెస్క్:**కశ్మీర్ ఫైల్స్ తరహాలో వైసీపీ భూ కబ్జాలపై త్వరలోనే విశాఖ ఫైల్స్ విడుదల చేస్తామని టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. విశాఖ భూ ఆక్రమణల్లో సీఎస్ స్థాయిలో పనిచేసిన వ్యక్తులున్నారని వెల్లడించారు. అందులో ప్రజా ప్రతినిధులు ఎవరెవరున్నారు, కడప గ్యాంగ్ ప్రమేయం ఏమిటి, భీమిలి భూములు, పెందుర్తి భూములు... ఇలా అన్ని వివరాలతో త్వరలోనే విశాఖ ఫైల్స్ తీసుకువస్తామని చెప్పారు. ప్రస్తుతం దానికి సంబంధించిన కసరత్తులు జరుగుతున్నాయని వివరించారు. సీఎస్ నుంచి, రిటైర్డ్ సీఎస్ లు కూడా ఇందులో ఉన్నారని తెలిపారు. విశాఖలో వైసీపీ భూదందాలపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని అన్నారు. ఇక, కొత్తగా ఆక్రమణలకు తావులేకుండా పంచగ్రామాల సమస్య పరిష్కరిస్తాం అని గంటా స్పష్టం చేశారు.



## మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే తో ..ఏపీ సీఎం చంద్రబాబు మంతనాలు

**పెన్ పవర్ డెస్క్:**ముంబై పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండేతో భేటీ అయ్యారు. షిండే ఆహ్వానం మేరకు సీఎం చంద్రబాబు ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. చంద్రబాబు కింజరాపు రామ్మోహన్ నాయుడితో కలిసి ఏక్‌నాథ్ షిండే నివాసానికి వెళ్లారు. మహారాష్ట్ర సీఎం అధికారిక నివాసమైన వర్షకు విచ్చేసిన చంద్రబాబుకు ఏక్? నాథ్ షిండే స్వాగతం పలికారు.

షిండే, ఆయన తనయుడు కల్యాణ్ లోక్‌సభ సభ్యుడు శ్రీకాంత్ షిండే, మరికొందరు శివసేన చీలికవర్గ నాయకులు చంద్రబాబును కలిశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న

వివరాలు 2లో..

## జగన్ ఐదేళ్ల పాలనపై దేవినేని సంచలన ఆరోపణలు

**పకృతి సంపదను అడ్డగోలుగా దోచేశారని మండిపడ్డ ఉమ**

**ఓబులాపురం గనుల్లో సీజ్ చేసిన ఖనిజం కొల్లగొట్టారని ఫైర్**



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సీపీ చీఫ్ వైఎస్ జగన్ పై తెలుగుదేశం పార్టీ నేత దేవినేని ఉమ సంచలన ఆరోపణలు చేశారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రం లోని పకృతి వనరులను అడ్డగోలుగా దోచుకున్నారని జగన్ పై మండిపడ్డారు. కేంద్ర సంస్థలు సీజ్ చేసినా లెక్కచేయకుండా ఓబులాపురం గనులలోని ఇనుప ఖనిజాన్ని కొల్లగొట్టారని ఆరోపించారు. లక్ష టన్నుల ఖనిజాన్ని గుట్టుచప్పుడు కాకుండా ప్రైవేటు స్టీల్ ప్లాంట్ కు అమ్ముకున్నారని విమర్శించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ విచారణను అడ్డుకున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల అవసరాలను, సమస్య లను గాలికి వదిలేసి.. దోచుకో దాచుకో అంటూ తాడే పల్లి ఖజానా నింపుకున్నారని విమర్శలు గుప్పించారు.

## తాడేపల్లి గంగానమ్మ ఆలయ పునర్ నిర్మాణ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి



**పెన్ పవర్ డెస్క్:**మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలోని గంగానమ్మ ఆలయ పునర్ నిర్మాణ ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి పాల్గొన్నారు. గంగానమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా ఉండేలా చూడాలని గంగానమ్మ తల్లిని

వివరాలు 2లో..

## నేపాల్ నూతన ప్రధానిగా కేపీ శర్మ ఓలి

- నేపాల్ లో రాజకీయ సంక్షోభం
- అధికార బదలాయింపు ఒప్పందానికి తిలోదకాలిచ్చిన మాజీ ప్రధాని ప్రచండ
- ప్రచండకు మద్దతు ఉపసంహరించిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూఎంఎల్)
- ప్రధాని పదవి నుంచి దిగిపోయిన ప్రచండ
- నేపాల్ కాంగ్రెస్ తో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూఎంఎల్)



**పెన్ పవర్ డెస్క్:**నేపాల్ నూతన ప్రధానిగా కేపీ శర్మ ఓలి గద్దెనెక్కను న్నారు. కేపీ శర్మ ఓలి రేపు నేపాల్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నేపాల్ లో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉండగా... ఒప్పందం ప్రకారం అధికార బదలాయింపునకు

వివరాలు 2లో..

## ఉత్తరాదిలో జలప్రళయం.. పలు రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీ..

**పెన్ పవర్ డెస్క్:**దేశం మొత్తం రుతుపవనాలు చాలా చురుగ్గా ఉన్నాయి. దేశంలో పలుచోట్ల వర్షం బీభత్సం సృష్టిస్తోంది. ఇప్పటికే పలు రాష్ట్రాలు వరదలతో నిండి ఉన్నాయి. నదులు ప్రమాదస్థాయి దాటి ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల కొండ చరియలు విరిగిపడుతున్నాయి. ఇదిలా ఉండగా అసోం, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ముంబై,ఉత్తరాఖండ్‌లోనూ వరుణుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. ఇంకా



వివరాలు 2లో..



## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఆరోగ్యం ప్రమాదంలో ఉంది

**పెన్ పవర్ డెస్క్:** ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో ఉందని ఆప్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కేజ్రీవాల్ డయాబెటిక్ పేషెంట్.. జ్యూడిషయల్ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్ షుగర్ లెవెల్స్ ప్రమాదకర స్థాయిలో క్షీణించాయని ఢిల్లీ మంత్రి అతిషీ ఆందోళన వ్యక్తం చేశారు. తప్పుడు కేసులు పెట్టి కేజ్రీవాల్ ను జైల్లో పెట్టేందుకు కుట్ర్ పన్నారు. ఆయన ఆరోగ్యం ప్రమాదంలో ఉందని అతిషీ అన్నారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ బరువు 8.5 కేజీలు తగ్గిందని, ఇప్పటికీ 50సార్లు షుగర్ లెవెల్స్ పడిపోయాయని అతిషీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది షుగర్ వ్యాధి ఉన్నవారికి ప్రమాదకర పరిస్థితి.. కేజ్రీవాల్ కు స్ట్రోక్ వస్తే..

వివరాలు 2లో..

# ట్రంప్‌పై కాల్పులు

**అమెరికా మాజీ అధ్యక్షుడిపై హత్యాయత్నం**



- చెవి పైభాగంలో నుంచి దూసుకెళ్లిన బుల్లెట్
- సభా వేదికకు 182 మీటర్ల దూరంలో భవనంపై నుంచి ఆరు రౌండ్ల ఫైరింగ్
- దుండగుడిని కాల్చేసిన స్పైరీరిటీ సిబ్బంది
- దాడిని ఖండించిన ప్రధానిమోదీ, రాహుల్గాంధీ, బైడెన్

వివరాలు 2లో..

## ప్రధాని మోదీ వరల్డ్ రికార్డ్... 'ఎక్స్' లో నెంబర్ వన్



**పెన్ పవర్ డెస్క్:**ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో ఎంత పాప్యులరో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్లాట్ ఫాం ఏదైనా సరే మోదీ ఫాలోవర్ల సంఖ్య భారీగానే ఉంటుంది. తాజాగా ఆయన ఎక్స్ లో రికార్డు సృష్టించారు. ఎక్స్ లో మోదీ ఫాలోవర్ల సంఖ్య 10 కోట్ల మార్కును అధిగమించగా... ఎక్స్ లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన ప్రపంచ నేతగా అవతరించారు. దీనిపై ప్రధాని మోదీ సంతోషం

వివరాలు 2లో..

## పరీక్షలు వాయిదా వేస్తే.. పెంచిన ఏజ్ లిమిట్ సరిపోదు



**పెన్ పవర్ డెస్క్:** నిరుద్యోగుల జీవితాలతో ప్రతిపక్షాలు ఆటలాడొద్దని సూచించారు మంత్రి సీతక్క. ఈ మేరకు ఆమె ఆదివారం ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. తొమ్మిదిన్నరేండ్లుగా నోటిఫికేషన్లు లేక.. నిరుద్యోగులు తీవ్ర ఇబ్బంది పడ్డారన్నారు. ఇప్పుడు పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి వచ్చిన నష్టమేమీ లేదని.. అభ్యర్థులే నష్టపోతారన్నారు. పదేండ్లుగా లక్షలు ఖర్చుచేసి కోచింగ్

వివరాలు 2లో..

# కరీంనగర్‌ను అద్దంలా తీర్చిదిద్దుతా

**పెన్ పవర్ డెస్క్:**కరీంనగర్ ను అద్దంలా తీర్చిదిద్దుతానన్నారు కేంద్ర మంత్రి బండి సంజయ్. అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత తనదేనని చెప్పారు. బండి సంజయ్ ను కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం కార్పోరేటర్లు సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్.. కరీంనగర్ అభివృద్ధిపై మంత్రి పొన్నం, ఎమ్మెల్యే గంగులతోనూ కలిసి చర్చిస్తానని చెప్పారు. స్మార్ట్ సిటీ కింద మిగిలిన నిధులు త్వరలోనే మంజూరు చేయిస్తానని తెలిపారు. జన్మభూమి కరీంనగర్ గడ్డ రుణం తీర్చుకుంటానని తెలిపారు. అందరం కలిసి కరీంనగర్ అభివృద్ధి కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. గొడవలు ఆపేసి రాబోయే జనరల్ బాడీలో అద్భుతమైన ప్రణాళికను రూపొందించాలని చెప్పారు.



## సంపాదకీయం

# అనంతుడి పెండ్లి ఖర్చు ఎంతంటే

ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ రిపోర్ట్ ప్రకారం, అంబానీ ఫ్యామిలీ నెట్ వర్త్ తొమ్మిది లక్షల కోట్ల రూపాయలు. రాధిక మర్చంట్ ఫ్యామిలీ నెట్ వర్త్ 755 కోట్ల రూపాయలు. అత్యంత ఖరీదైన పెండ్లిగా ప్రచారం పొందిన అనంత్? అంబానీ - రాధిక మర్చంట్‌ల పెండ్లికి ముందు నుంచి పెండ్లి పూర్తయ్యే వరకు జరిగిన ఖర్చు ఇది...

రాజస్తాన్‌లోని నథ్‌ద్వరలో 29 డిసెంబర్? 2022న శ్రీనాథ్‌జీ టెంపుల్‌లో రోకా వేడుక జరిగింది. ఆ గుడిలో ఒక రోజంతా రాజ్‌భోగ్ శ్రింగార్ పద్ధతిలో ఆ వేడుకలు చేశారు. ఈ వేడుకకి క్లోజ్ ఫ్రెండ్స్ మాత్రమే హాజరయ్యారు. ఆ తర్వాత గతేడాది జనవరి18న మెహందీ సంబరాలు జరిగాయి.

జనవరి19న ముంబయిలోని యాంటిలాలో 15 వేల కోట్ల రూపాయలతో నిశ్చితార్థం చేశారు. ఆ ఈవెంట్?కి బాలీవుడ్ నుంచి షారుక్‌ఖాన్, అలియాభట్, దీపిక పదుకొణె, రణ్‌వీర్ సింగ్ వంటి సినీ నటులు పాల్గొన్నారు. ఈ సెలబ్రేషన్స్ గుజరాతీల 'గోల్ ధన' సంప్రదాయం జరిగాయి.

ఫిబ్రవరి16న జామ్‌నగర్‌లోని అంబానీ ఫామ్‌హౌజ్‌లో 'లగాన్ లఖ్‌వను' పేరుతో ప్రి%-%వెడ్డింగ్ సెలబ్రేషన్ జరిగింది. జూన్‌లో వెడ్డింగ్ ఇన్విటేషన్స్ పంచారు. వెండి కోవెలలో బంగారు విగ్రహాలతో ఉన్న ఎరుపు రంగు బాక్స్?లో ఆహ్వానం ఉంది. మొదటి ఇన్విటేషన్ వారణాసిలోని కాశీ విశ్వనాథ్ టెంపుల్‌లో శివుడి పాదాల దగ్గరపెట్టారు నీతా అంబానీ.

మార్చి1 నుంచి 3వ తేదీ వరకు జరిగిన ప్రి%-%వెడ్డింగ్ సెలబ్రేషన్‌కి మొదటిరోజు బాలీవుడ్ నటీనటుల?తోపాటు బిల్ గేట్స్, మార్క్ జుకర్ బర్గ్ సహా బడా వ్యాపారవేత్తలు చాలామంది ఇందులో పాల్గొన్నారు. అలాగే పాప్? స్టార్ రిహన్నా కూడా ఈ వేడుకల్లో పాల్గొంది. అందుకుగాను ఆమెకి దాదాపు74 కోట్ల రూపాయలు ఇచ్చారు.

రెండో రోజు 'వాక్ ఆన్? ది వైల్డ్ సైడ్' థీమ్?తో మూడువేల ఎకరాల్లో జంతువుల కోసం ఏర్పాటు చేసిన 'వంతారా'ని పరిచయం చేశారు. అతిథులకు జామ్‌నగర్ రిఫైనరీ కాంప్లెక్స్‌లో ఉన్న వంతారా టూర్ చూపించారు. అదే రోజు రాత్రి 'మేళా రోగ్' పేరిట చేసిన సంగీత్ కార్యక్రమంలో పాపులర్ సింగర్ దిల్జిత్ దొసాంజే పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. అతనికి దాదాపు నాలుగు కోట్ల రూపాయల వరకు పేమెంట్ అందిందట!

చివరి రోజు 'టుస్కర్ ట్రైల్స్' థీమ్‌తో సెలబ్రేషన్ అందులో హస్తాక్షర్ వేడుక జరిగింది. అందులో మ్యుజీషియన్స్ అయిన అర్జిత్ సింగ్, లక్కీ అలీ, శ్రేయా గోషల్, ఉదిత్ నారాయణ్? పాటలతో వీనులవిందు చేశారు. 'చమ్మక్ చల్లో' ఫేమ్ ఎకోన్ కూడా ఈ వేడుకకు హాజరయ్యాడు. అతనికి దాదాపు నాలుగు కోట్ల రూపాయలు ఇచ్చారు.

ఈ మూడు రోజుల వేడుకల ఖర్చు.. దాదాపు1259 కోట్ల రూపాయలు. ఈ వేడుకల్లో వంద మంది చెఫ్?లతో 500 వంటకాలు చేయించారు. 51 వేలమందికి విందు భోజనం ఏర్పాటుచేశారు. అందులో నిరుపేదలు కూడా ఉన్నారు.

మార్చి 29 నుంచి జూన్ 1వ తేదీ వరకు మరోసారి ప్రి%-%వెడ్డింగ్ వేడుకలు జరిగాయి. అందులో 'లా విటా ఇ ఉన్? వియాగియో'(జీవితం ఒక ప్రయాణం) పేరుతో క్రూయిజ్? షిప్? జర్నీ చేశారు. అనంత్? అంబానీ ఆరేండ్ల క్రితం రాధికకు రాసిన ప్రేమలేఖతో డిజైన్ చేసిన చీర కట్టుకుందామె. ఇటలీలో జరిగిన ప్రి%-% వెడ్డింగ్? వేడుకల్లో ఆండ్రియా బోసెల్లి మ్యూజికల్ పర్ఫార్మెన్స్? ఇచ్చారు.

జులై 3న 50 మంది నిరుపేదలకు సామూహిక వివాహాలు చేశారు. ఒక్కో పెండ్లి కూతురికి బంగారు మంగళసూత్రం, ముక్కెర, ఉంగరంతోపాటు వెండి మెట్టెలు, పట్టీలు బహూకరించారు. ప్రతి జంటకు 1.01 లక్షల రూపాయల చెక్, ఏడాదికి సరిపడా సరుకులు, ఇంటి సామాగ్రి, ఫర్నీచర్ ఇచ్చారు.

జులై 4న గుజరాతీ సంప్రదాయం అయిన 'మామెరు' ఈవెంట్ రాధిక మర్చంట్? ఫ్యామిలీ చేసింది. జులై 5న సంగీత్ ఘనంగా జరిగింది. పెండ్లి జులై12న, శుభ్ ఆశీర్వాద్? జులై13న, మంగళ్ ఉత్సవ్ పేరిట వెడ్డింగ్ రిసెప్షన్? జులై14న జరిగాయి. ఈ వేడుకలన్నింటికీ జియో వరల్డ్? సెంటర్స్, జియో వరల్డ్ గార్డెన్ వేదిక అయ్యాయి. వీటికి ఒక రోజుకి యావరేజ్?గా15 లక్షల రూపాయల అద్దె. కాగా వేడుకల్లో భాగం చేసిన జస్టిన్ బీబర్ అనే సింగర్?కి 83 కోట్ల రూపాయల ఖర్చయిందట!

# ట్రంప్‌పై కాల్పులు

అగ్రరాజ్యం అమెరికా ఉలిక్కిపడే ఘటన జరిగింది. ఆ దేశ మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి అయిన డొనాల్డ్ ట్రంప్‌పై దుండగులు కాల్పులకు పాల్పడ్డారు. పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తుండగా ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. ట్రంప్‌నకు చెవి దగ్గర తీవ్రమైన గాయమైంది. తీవ్ర రక్తస్రావమయింది. బుల్లెట్ తగిలిన విషయాన్ని గుర్తించిన వెంటనే ట్రంప్ తాను ఉన్న ప్రదేశంలో కిందకు వంగారు.

తక్షణమే అప్రతమత్తమైన భద్రతా సిబ్బంది మాజీ అధ్యక్షుడికి రక్షణ కవచాన్ని ఏర్పాటు చేశారు. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్స్ తక్షణమే ఆయనను హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు. కాగా ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృత్యువాతపడ్డారు. చనిపోయినవారిలో నిందితుడు కూడా ఉండి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

అనూహ్య రీతిలో జరిగిన కాల్పుల ఘటనతో ఎన్నికల ర్యాలీలో ఒక్కసారిగా అరుపులు, కేకలతో గందరగోళం నెలకొంది. బుల్లెట్ గాయాల పాలైన ట్రంప్ చెవి, ముఖంపై రక్తం కనిపించాయి. ఒక చేతితో చెవిని పట్టుకున్నారు. కాగా ట్రంప్‌ను హాస్పిటల్‌కు తరలిస్తున్న సమయంలో ఆయన పిడికిలి బిగించి ఎన్నికల ర్యాలీలోని ప్రజలకు చూపించారు. కాగా మాజీ అధ్యక్షుడు ట్రంప్ సురక్షితంగా ఉన్నారంటూ సీక్రెట్ సర్వీస్ 'ఎక్స్' వేదికగా నిర్ధారించింది. ఆయన బాగానే ఉన్నారని, వైద్యులు ఆయనను పరిశీలిస్తున్నారని తెలియజేశారు.

**అనుమానితుడు మృతి!**

ట్రంప్‌పై కాల్పులకు తెగబడిన అనుమానాస్పద షూటర్ మృతి చెందినట్టు భావిస్తున్నారు. ఈ మేరకు అమెరికా మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. షూటర్‌తో పాటు పక్కనే ఉన్న మరో వ్యక్తి కూడా చనిపోయారని బట్లర్ కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్నీ రిచర్డ్ గోల్డింగర్ చెప్పినట్టుగా 'వాషింగ్టన్ పోస్ట్' కథనం పేర్కొంది.

దుశ్చర్యను ఖండించిన అధ్యక్షుడు జో బైడెన్

ట్రంప్‌పై కాల్పుల విషయాన్ని సీక్రెట్ సర్వీస్ చీఫ్ ద్వారా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ తెలుసుకున్నారని వైట్ హౌస్ తెలిపింది. ఈ ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. " పెన్సిల్వేనియాలో డొనాల్డ్ ట్రంప్ ర్యాలీలో కాల్పుల ఘటన గురించి నాకు సమాచారం అందింది. ట్రంప్ క్షేమంగా, బాగానే ఉన్నారని తెలియడం సంతోషం.

ట్రంప్ కోసం, ఆయన కుటుంబం కోసం, ర్యాలీలో పాల్గొన్నవారి క్షేమం కోసం ప్రార్థిస్తున్నాను. మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నాం. ట్రంప్‌ను సురక్షితంగా రక్షించిన సర్వీస్‌కు అభినందనలు తెలియజేస్తున్నాను. అమెరికాలో ఇలాంటి హింసకు తావు లేదు. దేశమంతా ఒక్కటై ఈ హింసను ఖండించాలి" అని జో బైడెన్ పేర్కొన్నారు. కాగా అమెరికాలోని అన్ని రాజకీయ పక్షాలు ఈ ఘటనను తీవ్రంగా ఖండించాయి.

## ఉత్తరాదిలో జలప్రళయం.. పలు రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీ..

- మొదటి పేజీ తరువాయి

ఐదు రోజుల పాటు( జులై 18 వరకు) వాతావరణం ఇలాగే ఉంటుందని వాతావరణశాఖ ప్రకటించింది. చాలా చోట్ల నదులు ప్రమాదస్థాయి దాటి ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల కొండ చరియలు విరిగిపడుతున్నాయి. అసోంలో ఇప్పటికీ లక్షల మంది ప్రజలు వరదల బారిన పడ్డారు. అసోంలోని 27 జిల్లాలు వరదలతో ప్రభావితమయ్యాయి. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. అనేక గ్రామాల్లో నీటి ఎద్దడి ఉంది. వర్షాలకు నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. 91 రెవెన్యూ, 3వేల 154 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. పలు గ్రామాలకు రాకపోకలు స్థంభించాయి.

అస్సాంలో వరదల కారణంగా మరణిస్తున్న వారి సంఖ్య కూడా రోజు రోజుకు పెరుగుతోంది. బాధితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని సీఎం హిమంత బిస్వా శర్మ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికీ 48వేల మంది షెల్టర్లలో ఉన్నారు. వరదలు, కొండచరియలు విరిగిపడుతుండటంతో.. జనాలు చాలా ఇబ్బంది పడుతున్నారని అధికారులు తెలిపారు. ఎక్కడికక్కడ రెస్క్యూ టీంలు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఖాళీ చేయాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

**ఉత్తరాఖండ్‌లో వర్షం బీభత్సం..**

ఇక ఉత్తరాఖండ్‌లో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. 72 గంటల పాటు ఏకధాటిగా వర్షం కురుస్తోంది. నదులు ప్రమాదస్థాయి దాటి ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల కొండ చరియలు విరిగిపడుతున్నాయి. కీలక హైవేలపై రాకపోకలు నిలిపివేశారు. పలు రైల్వే స్టేషన్లు మునిగిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. వర్షం కారణంగా పలు రైళ్లు రద్దు చేశారు. పలు పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు ఇరుక్కుపోయారు.

**ఉత్తరప్రదేశ్.. హిమాచల్ ప్రదేశ్‌లో..**

ఉత్తరప్రదేశ్‌లోనూ ఎడతెరిపిలేని వర్షాలతో ప్రజలందరూ కూడా అల్లాడిపోతున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. హైవేలు సహా 70 రోడ్లు మూసివేశారు. బీహార్‌లోని కోసి నది నీటిమట్టం పెరగడంతో వరద ముప్పు పొంచి ఉంది. బీహార్‌లోని నదుల నీటిమట్టం పెరగడంతో 7 జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మహారాష్ట్రలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముంబై తీరంలో హై టైడ్ అలర్ట్ జారీ చేశారు.

## మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే తో .. ఏపీ సీఎం చంద్రబాబు మంతనాలు

- మొదటి పేజీ తరువాయి

ఎన్డీఏ సంకీర్ణ కూటమిలో టీడీపీ, శివసేన (ఏక్‌నాథ్ షిండే) వర్గం భాగస్వామ్యపార్టీలుగా ఉన్న విషయం తెలిసిందే. ఏక్‌నాథ్ షిండేతో సుమారు 40 నిమిషాల పాటు చంద్రబాబు భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, పెట్టుబడులకు సంబంధించిన అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయి. సుదీర్ఘకాలం పాటు తమ ఈ రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగుతున్నాయని, వాటిని మరింత బలోపేతం చేసుకుంటామని అన్నారు. చంద్రబాబుకు అపార రాజకీయ అనుభవం ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. చంద్రబాబు భేటీకి సంబంధించిన ఫోటోలను మహారాష్ట్ర సీఎం ఏక్నాథ్ షిండే ఎక్స్ వేదికగా షేర్ చేసుకున్నారు.

## పరీక్షలు వాయిదా వేస్తే.. పెంచిన ఏజ్ లిమిట్ సరిపోదు

- మొదటి పేజీ తరువాయి

తీసుకున్నవారు ఆగం అవుతారని సూచించారు. పెంచిన ఏజ్ లిమిట్ కూడా పోతుందన్నారు. ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు ఇబ్బందులున్నాయన్నారు. ఏళ్ల తరబడి భర్తీలు లేక పలుశాఖల్లో సేవలు ఇబ్బందిగా మారాయన్నారు. అందుకే యుద్ధప్రాతిపదికన నియామకాలు చేపట్టామని చెప్పారు. యువత ఆకాంక్షల మేరకే షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు సీతక్క. వాయిదా వేయాలని కొందరు కోరుతున్నా..అందరి ప్రయోజనం కోసం నిర్వహించకతప్పదని చెప్పారు. ఉద్యోగాల భర్తీ ఇక్కడితో ఆగిపోలేదని..నిరుద్యోగులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు సీతక్క. అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పారు. ఇక ఏటేటా నోటిఫికేషన్లు వస్తాయన్నారు. రాజకీయ నిరుద్యోగులు యువతను రెచ్చగొట్టడం మానుకోవాలని సూచించారు. తొమ్మిదిన్నరేండ్లుగా నోటిఫికేషన్లు ఇవ్వక.. నిరుద్యోగులకు ఉరిపోసింది మీరే అంటూ ఆరోపించారు. పదేండ్లుగా గ్రూప్-1, ఏడేండ్లుగా డీఎస్సీ ఎందుకివ్వలేదన్నారు సీతక్క. ఉద్యోగాలని నమ్మించి..వాయిదాలు, పేపర్ లీకులతో నిండా ముంచారని మండిపడ్డారు.

## ప్రధాని మోదీ వరల్డ్ రికార్డ్... 'ఎక్స్' లో నెంబర్ వన్

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేశారు. "నా ఫాలోవర్ల సంఖ్య వంద మిలియన్లు దాటిపోయింది. ఎక్స్ వంటి చురుకైన మాధ్యమంలో ఉండడం, చర్చలు, ఆలోచనలు పంచుకోవడం, ప్రజల ఆశీస్సులు, నిర్మాణాత్మక విమర్శలు... ఇలా ఎన్నో ఈ వేదిక ద్వారా పొందగలుగుతున్నందుకు సంతోషంగా ఉంది" అంటూ ట్వీట్ చేశారు.

ఇక, భారత్ లో విపక్ష నేత రాహుల్ గాంధీ 'ఎక్స్' ఫాలోవర్ల సంఖ్య 26.4 మిలియన్లు కాగా... ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు 27.5 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే... ఇండియా కూటమిలోని నేతలందరి ఎక్స్ ఫాలోవర్లను కలిపితే 9.5 కోట్లు కాగా... ప్రధాని మోదీ ఒక్కరే 10 కోట్లతో టాప్ లో నిలవడం విశేషం.

## తాడేపల్లి గంగానమ్మ ఆలయ పునర్ నిర్మాణ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి

- మొదటి పేజీ తరువాయి

వేడుకున్నామని తెలిపారు. ఆలయ పునర్ నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సీనియర్ నేత దొంతిరెడ్డి సాంబిరెడ్డి, కమిటీ సభ్యులను అభినందించినట్టు వెల్లడించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చానని లోకేశ్ వివరించారు. ఈ మేరకు ఫొటోలను కూడా పంచుకున్నారు.

## నేపాల్ నూతన ప్రధానిగా కేపీ శర్మ ఓలి

- మొదటి పేజీ తరువాయి


మాజీ ప్రధాని ప్రచండ అంగీకరించకపోవడం, ఆయనకు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూఎంఎల్) మద్దతు ఉపసంహరించుకోవడం తెలిసిందే. దాంతో ప్రచండ ప్రధాని పదవి నుంచి దిగిపోక తప్పలేదు. దాంతో, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూఎంఎల్)... నేపాల్ కాంగ్రెస్ తో జట్టు కట్టి నూతన ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే కేపీ శర్మ ఓలిని ప్రధాని పదవి వరించింది.

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఆరోగ్యం ప్రమాదంలో ఉంది

- మొదటి పేజీ తరువాయి

మెదడు దెబ్బతినే అవకాశం ఉంది.. దీనికి ఎవరు బాధ్యులని ఢిల్లీ మంత్రి అతిషీ ప్రశ్నించారు. జైలు ఉన్నందున ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సరైన వైద్యం అందడం లేదని ఆమె ఆరోపించారు. ఆప్ లాయర్లు, డాక్టర్లను సంప్రదించి కోర్టు ఆశ్రయిస్తామని చెప్పారు.కేజ్రీవాల్ కు ఏమైనా అయితే దేశ ప్రజలే కాదు.. దేవుడుకూడా వారిని క్షమించరని ఢిల్లీ మంత్రి అతిషీ అన్నారు.

## హైదరాబాద్?లో దంచికొడుతున్న వాన.. సోమవారం) భారీ వర్షాలు




హైదరాబాద్ లో ఆదివారం (జూలై14) వాన దంచికొడుతోంది. ఉదయం నుంచి మేఘావృతమై ఉన్న వాతావరణం సాయంత్రానికి ఒక్కసారిగా మారిపోయింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. చందానగర్, గచ్చిబౌలి, మాదాపూర్ , నిజాంపేట్, ప్రగతినగర్ , పటాన్ చెరు, రామచంద్రాపురం, అమీన్ పూర్ పరిసర ప్రాంతాల్లో వర్షం పడింది.

బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ , మెహదీపట్నం పరిసర ప్రాంతాల్లో భారీ కురుస్తోంది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాత్రికూడా హైదరాబాద్ సిటీలో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది.

రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. హైదరాబాద్ లో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. మరో రెండు రోజులు హైదరాబాద్ నగర వ్యాప్తంగా మోస్తరు నంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావారణ శాఖ తెలిపింది.

## తమిళనాడు బీఎస్పీ చీఫ్ హత్య: జొమాటో డెలివరీ బాయ్స్‌గా వచ్చి చంపేశారు..సీసీఫుటేజ్ వైరల్



తమిళనాడు బీఎస్పీ చీఫ్ ఆమ్ స్ట్రాంగ్ హత్య కేసులో పోలీసులు కీలక విషయాలు బయటపెట్టారు. ఆమ్ స్ట్రాంగ్ హత్య కేసులో అసలైన నిందితులు అరెస్ట్ కాలేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న క్రమంలో ఆమ్ స్ట్రాంగ్ హత్యకు సంబంధించిన సీసీఫుటేజ్ ని విడుదల చేశారు. జూలై 5న హంతకులు జొమాటో బాయ్స్ గా వచ్చి ఆమ్ స్ట్రాంగ్ ను దారుణంగా హత్య చేశారు. బైక్ పై స్పాట్ కు చేరుకున్న నిందితులు స్థానికులు, భవన నిర్మాణ కార్మికులు చూస్తుండగానే దాడి చేశారు. ఆమ్ స్ట్రాంగ్ పరుగెత్తుతుండగా..వెంటపడి మరీ నరికిన దృశ్యాలు వీడియోలో కనిపించాయి. స్థానికులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా మరణాయుధాలతో బెదిరించి పారిపో యారు. ఆమ్ స్ట్రాంగ్ హత్య కేసులు 11 మంది నిందితులు ఉండగా.. వారిలో కీలక నిందితుడు తిరువేంగడమ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పోలీసు కాల్పుల్లో తిరు వేంగడం మృతి చెందాడు. హత్యకు ఉపయోగించిన ఆయుధాల రికవరీకోసం ఓ చెరువువద్దకు తీసుకెళ్లగా..పోలీసులపై దాడి చేసి పారిపోయేందుకు ప్రయత్నించగా.. మాధవరం సమీపంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో తిరువేంగడం మరణించాడు. ఈ ఘటనలో ఓ పోలీసు గాయపడ్డాడు. అయితే ప్రతిపక్ష నేతలు నిందితుడి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తిరువేంగడం మృతిపై విచారణ జరిపించాలని కోరుతున్నారు.

# పంజాగుట్ట చౌరస్తాలో దానం నాగేందర్ బీడీలు అమ్ముకునేవాడని రేవంత్ రెడ్డే చెప్పాడు: పాడి కౌశిక్ రెడ్డి

### బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేలను పురుగుల్లా చూసేవారన్న దానం నాగేందర్

### అందుకే ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరుతున్నారని వెల్లడి

### దానం వ్యాఖ్యలపై పాడి కౌశిక్ రెడ్డి ఫైర్

### త్వరలోనే నీ అక్రమాలు బయటపెడతాం అంటూ దానంకు వార్నింగ్



బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేలను పురుగుల్లా చూసేవారంటూ ఆ పార్టీ నాయకత్వంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యానించడం తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీలో విలువ ఉండదని గ్రహించే ఆ పార్టీ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ లో చేరుతున్నారని దానం వివరించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికీ విలువ ఉంటుందని అన్నారు. దానం నాగేందర్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. త్వరలో నీ అక్రమాలు బయటపెడతాం అంటూ దానం నాగేందర్ పై మండిపడ్డారు. బీడీలు అమ్ముకునే నువ్వు ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించావు? అని ప్రశ్నించారు. పంజాగుట్ట చౌరస్తాలో దానం నాగేందర్ బీడీలు అమ్ముకునేవాడని రేవంత్ రెడ్డే చెప్పాడని కౌశిక్ రెడ్డి వెల్లడించారు. బీడీలు అమ్ముకునే నువ్వు ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించావు? నీ బాధితులు చాలామంది నా వద్దకు వచ్చారు అని తెలిపారు. "దానం నాగేందర్ గారూ... నేను చెప్పిన మాటలు కావు ఇవి. మీ ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి గారు నిన్ను ఏమని తిట్టారో తెలుసా? నీకు సిగ్గు, శరం, లజ్జ, మానం ఏమైనా ఉన్నాయా? ఇవాళ హైదరాబాద్ లో నీకంటే హెరాస్ మెంట్ చేసేవాళ్లు ఎవరైనా ఉన్నారా? నీ అవినీతి, అక్రమాలు అన్నీ త్వరలోనే బయటపెడతాం. నీ అక్రమ సంపాదనను కచ్చితంగా బయటపెడతాం. నీకు అంత రోషం ఉంటే... కేసీఆర్, కేటీఆర్ పెట్టిన భిక్ష అయిన నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయొచ్చు కదా! నీకంత దమ్ము ఉందా? ఎందుకు భయపడుతున్నావ్? నువ్వు మగాడివే అయితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. దానం నాగేందర్ తో పాటు పార్టీ వదిలి వెళ్లిన 9 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయండి... మీ సంగతేంటో ప్రజలే చెబుతారు" అంటూ పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

### టోకెన్లు లేకుండా వచ్చిన వారికి శ్రీవారి దర్శనానికి 24 గంటల సమయం

### టోకెన్లతో వచ్చిన వారికి 5 గంటల్లో దర్శనం పూర్తి

### నిన్న ఒక్కరోజే స్వామివారికి హుండీ ద్వారా రూ.3.87 కోట్ల ఆదాయం



తిరుమల క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు, నారాయణగిరి షెడ్లు భక్తులతో నిండిపోయాయి. తిరుమలలోని బాట గంగమ్మ ఆలయం వరకు క్యూ లైన్లు కొనసాగుతున్నాయి. టోకెన్లు లేకుండా శ్రీవారి సర్వదర్శనానికి క్యూలైన్లలోకి వచ్చిన భక్తులకు 24 గంటల సమయం పడుతోంది. టోకెన్లతో శ్రీవారి సర్వదర్శనానికి వచ్చిన భక్తులు 14 కంపార్ట్ మెంట్లలో వేచి ఉండగా... దర్శనానికి 5 గంటల సమయం పడుతోంది. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లతో క్యూలైన్లలోకి వచ్చిన భక్తులకు స్వామివారి దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది. నిన్న వెంకటేశ్వరస్వామిని 75,916 భక్తులు దర్శించుకున్నారు. 42,920 మంది భక్తులు స్వామివారికి తలనీలాల మొక్కు సమర్పించుకున్నారు. నిన్న ఒక్క రోజే తిరుమల శ్రీవారికి హుండీ ద్వారా రూ.3.87 కోట్ల ఆదాయం వచ్చింది.

## హైదరాబాదులోని పలు ప్రాంతాలను ముంచెత్తిన భారీ వర్షం



గత కొన్ని రోజులుగా హైదరాబాదులో దాదాపు ప్రతి రోజూ వర్షం పడుతోంది. ఇవాళ కూడా సాయంత్రం హైదరాబాదులోని పలు ప్రాంతాలను భారీ వర్షం ముంచెత్తింది. మియాపూర్, చందానగర్, లింగంపల్లి, హైదర్ నగర్, కూకట్ పల్లి, మూసాపేట్, బాచుపల్లి, కేపీహెచ్ బీ కాలనీ, ప్రగతి నగర్, నిజాంపేట్, మల్కాజిగిరి, నేరేడ్ మెట్, కుషాయిగూడ, చర్లపల్లి తదితర ప్రాంతాల్లో వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు చోట్ల రోడ్లపైకి నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈశాన్య రుతుపవనాలు క్రియాశీలకంగా ఉండడంతో పాటు, ఉపరితల ఆవర్తనం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.

## పూరీ ఆలయంలోని రహస్య గదిని తెరిచిన ఒడిశా ప్రభుత్వం

### దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా పూరీ ఆలయానికి గుర్తింపు

### పూరీ ఆలయంలోని రత్న భాండాగారంపై సర్వత్రా ఆసక్తి

### ఆలయ వర్గాలు, అధికారుల పర్యవేక్షణలో తెరుచుకున్న రహస్య గది తలుపులు

### లెక్కింపు చేపట్టనున్న 16 మంది సభ్యుల కమిటీ



దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన పూరీ జగన్నాథ ఆలయంలో రహస్య గది (రత్న భాండాగారం) తెరుచుకుంది. ఒడిశా ప్రభుత్వం నేడు ఈ రహస్య గదిని తెరిచింది. ఈ మేరకు రాష్ట్ర సీఎస్ ఓ ప్రకటనలో తెలిపారు. జస్టిస్ బిశ్వనాథ్ రథ్ నేతృత్వంలోని 16 మంది సభ్యుల కమిటీ ఈ రత్న భాండాగారంలోని సంపదను లెక్కించనుంది. 46 ఏళ్ల తర్వాత పూరీ జగన్నాథ ఆలయంలో రహస్య గది తలుపులు తెరుచుకోవడం, నిధి లెక్కింపుపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. గతంలో కేరళలోని అనంత పద్మనాభ స్వామి ఆలయంలో నిధిపై ఇదే రీతిలో ఉత్కంఠ నెలకొనడం తెలిసిందే. కాగా, పూరీ ఆలయంలో జగన్నాథుడి సేవలకు అంతరాయం కలగకుండా, ఈ రహస్య గదిని తెరిచారు. చివరిసారిగా 1978లో ఈ రత్న భాండాగారాన్ని తెరిచారు. అప్పట్లో 70 రోజుల పాటు అందులోని సంపదను లెక్కించారు.

## ట్రంప్ సభ జరుగుతుంటే... ఓ వ్యక్తి తుపాకీతో బిల్డింగ్ పైకి పాకుతూ వెళ్లడం చూశాను: ప్రత్యక్ష సాక్షి

### అగ్రరాజ్యం అమెరికాలో ట్రంప్ పై హత్యాయత్నం

### పెన్సిల్వేనియాలో ఎన్నికల ప్రచారం చేస్తుండగా ట్రంప్ పై కాల్పులు

### ట్రంప్ చెవికి గాయం... నిందితుడి కాల్చివేత

### ఆగంతుకుడి గురించి ఓ వ్యక్తి పోలీసులకు చెప్పినా పట్టించుకోని వైనం




అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అదృష్టం కొద్దీ ప్రాణాలతో బతికి బయటపడ్డాడు. ఓ సాయుధుడు జరిపిన కాల్పుల్లో ట్రంప్ కణత కొద్దిలో మిస్సయింది. ఆయన చెవికి గాయమైంది. ట్రంప్ పై కాల్పులు జరిగిన క్షణాల వ్యవధిలోనే సీక్రెట్ సర్వీస్ స్నైపర్లు కౌంటర్ అటాక్ చేసి ఆ దుండగుడ్ని మట్టుబెట్టారు. కాగా, ట్రంప్ ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు కాకపోయినా, ఆయనకు అత్యున్నత స్థాయిలో భద్రత ఉంటుంది. కానీ, అంతటి భద్రతలోనూ లొసుగులు ఉన్నట్టు తాజా ఘటనతో నిరూపితమైంది. ట్రంప్ సభకు వచ్చిన ఓ వ్యక్తి... తుపాకీతో ఉన్న ఓ ఆగంతుకుడ్ని తాను చూశానని చెప్పినా, భద్రతా సిబ్బంది పట్టించుకోలేదన్న విషయం తాజాగా వెల్లడైంది. గ్రెగ్ స్మిత్ అనే ఆ ప్రత్యక్ష సాక్షి ఏమని చెప్పాడంటే... "బట్లర్ కౌంటీలో ట్రంప్ మీటింగ్ జరుగుతున్న సమయంలో ఓ వ్యక్తి తుపాకీతో పాకుతూ బిల్డింగ్ పైకి ఎక్కడం చూశాను. అతడి వద్ద తుపాకీ ఉన్న విషయం స్పష్టంగా అర్థమవుతోంది. ఆ సాయుధుడి విషయాన్ని పోలీసులకు తెలియజేశాను. కానీ వారికి అతడు కనిపించలేదనుకుంటా. ఇంతలో నేను... ఈ ట్రంప్ ఇంకా ఎందుకు మాట్లాడుతున్నాడు... ఎవరైనా అతడిని స్టేజి మీద నుంచి లాగిపడేయొచ్చు కదా అంటూ విసుగ్గా ఫీలయ్యాను. అంతలోనే తుపాకీ కాల్పులు మోత వినిపించింది. బహుశా ఐదు రౌండ్ల కాల్పులు జరిగి ఉండొచ్చు" అని వివరించాడు. ప్రత్యక్ష సాక్షి గ్రెగ్ స్మిత్... కాల్పుల అనంతరం సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు భవనంపై ఉన్న ఆ ఆగంతుకుడ్ని కాల్చివేయడం కూడా చూశాడు.

## పిలవని పేరంటాలు... ఆహ్వానం లేకుండా అంబానీ పెళ్లికి వెళ్లిన ఇద్దరు ఏపీ యువకులపై కేసు

### ముంబయిలో అంగరంగవైభోగంగా అనంత్ అంబానీ పెళ్లి

### ఆహ్వానం లేకుండా పెళ్లికి వెళ్లిన అల్లూరి వెంకటేశ్, షఫీ షేక్

### ఇద్దరినీ అదుపులోకి తీసుకుని, నోటీసులు ఇచ్చి వదిలేసిన పోలీసులు



ముంబయి బీకేసీ పోలీసులు... ఆ ఏపీ యువకులు ఇద్దరినీ అదుపులోకి తీసుకుని, నోటీసులు ఇచ్చి వదిలేశారు.

రిలయన్స్ వ్యాపార సామ్రాజ్య అధినేత ముఖేశ్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ ల వివాహం ముంబయిలో కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ పెళ్లికి ప్రపంచం నలుమూలల నుంచి ప్రముఖులు వచ్చి సందడి చేశారు. అదే సమయంలో, కొందరు పిలవని పేరంటాల్లా అంబానీ ఇంట పెళ్లికి హాజరయ్యారు.

తాజాగా, అనంత్ అంబానీ పెళ్లికి ఆహ్వానం లేకుండా వెళ్లిన ఇద్దరు ఏపీ యువకులపై కేసు నమోదైంది. వారిద్దరిలో అల్లూరి వెంకటేశ్ అనే యువకుడు యూట్యూబర్. మరో యువకుడి పేరు షఫీ షేక్. ఈ ఇద్దరు యువకులు ఆహ్వానం లేకుండా అంబానీ ఇంట్లో పెళ్లికి వచ్చారంటూ పోలీసులకు ఫిర్యాదు అందింది. దాంతో వారిద్దరిపై వేర్వేరుగా కేసులు నమోదు చేసుకున్న

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మెగా హీరో సాయి దుర్గా తేజ్

### ఇటీవల ఓ వీడియోను తెరపైకి తెచ్చిన సాయి దుర్గా తేజ్

### తండ్రి, కూతురు వీడియోపై కొందరు అసభ్య వ్యాఖ్యలు చేయడాన్ని ఎత్తిచూపిన మెగా హీరో

### ఇదే అంశంపై సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం



ఇటీవల ఓ తండ్రి, కూతురుకు సంబంధించిన వీడియోపై సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు అనుచితంగా వీడియో చాట్ చేసిన ఘటన అందరికీ తెలిసిందే. టాలీవుడ్ హీరో సాయి దుర్గా తేజ్ ఈ వీడియో విషయాన్ని తెరపైకి తెచ్చారు.

తమ పిల్లలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను తల్లిదండ్రులు సోషల్ మీడియాలో పోస్టు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన సాయి దుర్గా తేజ్... అదే సమయంలో, సోషల్ మీడియాలో అరాచకాలపై తగిన చర్యలు తీసుకోవాలంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. తాజాగా, ఇదే అంశంపై సాయి దుర్గా తేజ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. దీనిపై ఆయన స్వయంగా సోషల్ మీడియా ద్వారా వివరాలు తెలిపారు.

"నా కోసం మీ విలువైన సమయం కేటాయించినందుకు థాంక్యూ సీఎం రేవంత్ అన్న... పిల్లలపై అకృత్యాలు, సోషల్ మీడియా దుర్వినియోగం తదితర అంశాలపై నేను చెప్పింది విని, అర్థం చేసుకుని, దీనిపై ఎలాంటి కార్యాచరణతో ముందుకు వెళ్లాలన్నదానిపై చర్చించినందుకు మీకు ధన్యవాదాలు. మన సమాజాన్ని పిల్లలకు సురక్షితమైన ప్రదేశంగా మార్చడానికి వీలు కల్పించే కఠినమైన నిబంధనలు, చర్యలకు శ్రీకారం చుడతామని మీరు హామీ ఇవ్వడం అభినందనీయం. సత్వరమే స్పందించి న్యాయం చేసేందుకు మీరు చూపిన నిబద్ధతకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇలాంటి సమస్యలపై నా సర్వశక్తులు ఒడ్డి పోరాడడం ఇక ముందు కూడా కొనసాగుతుంది" అని సాయి దుర్గా తేజ్ ట్వీట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసినప్పటి ఫొటోను కూడా పంచుకున్నారు.

## మా నాన్న కోసం ప్రార్థించిన వారందరికీ కృతజ్ఞతలు: ఇవాంకా ట్రంప్

### ఎన్నికల ప్రచారం చేస్తున్న ట్రంప్ పై కాల్పులు

### ట్రంప్ కు చెవి పక్కన తీవ్ర గాయం

### ఆసుపత్రి నుంచి డిశ్చార్జి!



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పై పెన్సిల్వేనియాలోని బట్లర్ కౌంటీలో కాల్పులు జరగడం తెలిసిందే. ఈ కాల్పుల్లో ట్రంప్ చెవి పక్కన తీవ్ర గాయమైంది. చికిత్స అనంతరం ట్రంప్ డిశ్చార్జి అయినట్టు తెలుస్తోంది. దీనిపై ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ స్పందించారు. బట్లర్ కౌంటీలో జరిగిన విచక్షణ రహితమైన హింసలో గాయపడిన మా నాన్న కోసం, ఇతర బాధితుల కోసం ప్రార్థించిన వారికి, ప్రేమాభిమానాలు చూపించిన వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇవాళ ఎంతో వేగంగా స్పందించి, సరైన నిర్ణయాలు తీసుకున్న సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లకు, ఇతర భద్రతా అధికారులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. ఈ కష్ట సమయంలో దేశం కోసం ప్రార్థనలు కొనసాగిస్తాను. ఇప్పుడే కాదు ఎప్పటికీ నిన్ను ప్రేమిస్తూనే ఉంటాను నాన్నా" అంటూ ఇవాంకా ట్రంప్ ట్వీట్ చేశారు.

## పూరీ ఆలయంలో రత్న భాండాగారం తెరిచాక అస్వస్థతకు గురైన ఎస్పీ




ఒడిశాలోని పూరీ క్షేత్రంలో 46 ఏళ్ల తర్వాత రత్న భాండాగారం తెరుచుకుంది. ఆలయంలోని ఈ రహస్య గదిని తెరిచిన అనంతరం సిబ్బంది లోపలంతా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా రత్న భాండాగారం సమీపంలో ఎస్పీ పినాక్ మిశ్రా అస్వస్థతకు గురయ్యారు. దాంతో వైద్యులు ఆయనకు చికిత్స అందించారు. కాగా, రత్న భాండాగారంలో నిధిని తరలించేందుకు పెద్ద చెక్క పెట్టెలను ప్రభుత్వం సిద్ధం చేసింది. వాటిని ప్రత్యేక వాహనంలో పూరీ ఆలయం వద్దకు చేర్చారు. పూరీలోని జగన్నాథ ఆలయాన్ని 12వ శతాబ్దంలో నిర్మించారు. ఆలయంలోని రత్న భాండాగారంలో జగన్నాథ స్వామి, సుభద్ర, భలభద్రలకు చెందిన విలువైన ఆభరణాలను భద్రపరిచారు. ఈ భాండాగారాన్ని తెరిచే ముందు కీలకమైన క్రతువు 'ఆజ్ఞ'ను నిర్వహించారు. కాగా, ఈ రహస్య గదిని తెరిచే సందర్భంగా పాములు పట్టే బృందాలను కూడా మోహరించారు. నాలుగున్నర దశాబ్దాలుగా గదిని మూసి ఉంచడంతో, లోపల విషసర్పాలు ఉంటాయన్న ఉద్దేశంతో పాములు పట్టే నిపుణులను సిద్ధంగా ఉంచారు.

# ప్రపంచ టాప్ త్రీ బ్యాట్స్ మెన్ లో కోహ్లీ, రోహిత్ కు చోటివ్వని హర్భజన్!

మాజీ దిగ్గజాలు సచిన్, కలిస్, లారా వరల్డ్ టాప్ బ్యాటర్స్ గా తేల్చిన టర్బనేటర్

కోహ్లీ, రోహిత్ కు తన జాబితాలో చోటిచ్చిన టీమిండియా మాజీ ఆల్ రౌండర్ రైనా

వివియన్ రిచర్డ్స్, సచిన్, లారాను ఎంపిక చేసుకున్న మరో మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప



టీమిండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ తాను మెచ్చిన ముగ్గురు ప్రపంచశ్రేణి బ్యాట్స్ మెన్ ఎవరో వెల్లడించాడు. అయితే అందులో ప్రస్తుతం ప్రపంచ క్రికెట్ లో అగ్రశ్రేణి ఆటగాళ్లుగా కొనసాగుతున్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు మాత్రం చోటివ్వలేదు. అందుకు బదులుగా మాజీ దిగ్గజాలవైపే మొగ్గుచూపాడు. ప్రపంచ టాప్ త్రీ బ్యాట్స్ మెన్ గా సచిన్ టెండూల్కర్, దక్షిణాఫ్రికా మాజీ ఆల్ రౌండర్ జాక్వెస్ కలిస్, వెస్టిండీస్ మాజీ దిగ్గజం బ్రియాన్ లారాను ఎంపిక చేసుకున్నాడు. అలాగే టీమిండియాకు చెందిన మరో మాజీ ఆటగాడు రాబిన్ ఊతప్ప తన దృష్టిలో ప్రపంచంలోని ముగ్గురు టాప్ బ్యాట్ మెన్ గా వెస్టిండీస్ దిగ్గజం సర్ వివియన్ రిచర్డ్స్, సచిన్ టెండూల్కర్, బ్రియన్ లారాను ఎంచుకున్నాడు. ఇక భారత జట్టు మాజీ ఆల్ రౌండర్ సురేష్ రైనా మాత్రం కోహ్లీ, రోహిత్ తోపాటు ఇంగ్లాండ్ మాజీ ఆటగాడు జో రూట్ ను ఎంపిక చేసుకున్నాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ మాత్రం కోహ్లీ, లారాతోపాటు తమ జట్టు మాజీ సారథి రికీ పాంటింగ్ వైపు మొగ్గు చూపాడు. 'రికార్డులు సృష్టించినందుకు సచిన్ టెండూల్కర్, ఆస్ట్రేలియా క్రికెట్ పై తనదైన

ముద్ర వేసినందుకు పాంటింగ్, ప్రేక్షకులకు అమితమైన ఉల్లాసాన్ని కలిగించినందుకు లారా' తన దృష్టిలో ముగ్గురు ప్రపంచ అగ్రశ్రేణి బ్యాటర్లు అని ఫించ్ అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం నార్తాంప్టన్ లో వరల్డ్ చాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీ ఆడుతున్న పలువురు మాజీ క్రికెటర్లను టీవీ వ్యాఖ్యాత షెఫాలీ బగ్గా ఈ ప్రశ్న అడిగింది. అందుకు వారు చెప్పిన జవాబులను ఒక వీడియోగా రూపొందించి తన ఇన్ స్టాగ్రామ్ పేజీలో పోస్ట్ చేసింది.

# శాంసన్ ఫిఫ్టీ, ఆఖర్లో దూబే మెరుపులు... టీమిండియా 20 ఓవర్లలో 167/6

టీమిండియా-జింబాబ్వే మధ్య ఐదో టీ20 మ్యాచ్

టాస్ గెలిచి టీమిండియాకు బ్యాటింగ్ అప్పగించిన జింబాబ్వే

టీమిండియాలో విఫలమైన టాప్-3 బ్యాట్స్ మెన్



జింబాబ్వే జట్టుతో చివరి టీ20 మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 167 పరుగులు చేసింది. వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ సంజూ శాంసన్ అర్ధసెంచరీతో అలరించాడు. శాంసన్ 45 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్ లతో 58 పరుగులు చేశాడు. శాంసన్ కొట్టిన ఓ సిక్స్ 110 మీటర్ల దూరం వెళ్లింది.

ఆఖర్లో శివమ్ దూబే దూకుడుగా ఆడడంతో టీమిండియా స్కోరు 150 మార్కు దాటింది. దూబే 12 బంతుల్లోనే 2 ఫోర్లు, 2 సిక్స్ లతో 26 పరుగులు చేశాడు.

రియాన్ పరాగ్ 22, యశస్వి జైస్వాల్ 12, కెప్టెన్ శుభ్ మాన్ గిల్ 13, అభిషేక్ శర్మ 14 పరుగులు చేశారు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబాని 2, కెప్టెన్ సికిందర్ రజా 1, ఎంగరావా 1, బ్రాండన్ మవుటా 1 వికెట్ తీశారు.

# జింబాబ్వేతో చివరి టీ20 మ్యాచ్... టాస్ ఓడిన టీమిండియా



ఇప్పటికే జింబాబ్వేతో ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ ను 3-1తో కైవసం చేసుకున్న టీమిండియా... నేడు నామమాత్రమైన చివరి టీ20 మ్యాచ్ ఆడుతోంది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన జింబాబ్వే బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్ కు హరారే స్పోర్ట్స్ క్లబ్ మైదానం వేదిక.

టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన టీమిండియా 5 ఓవర్లు ముగిసేసరికి 3 వికెట్లు కోల్పోయి 40 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ 12, కెప్టెన్ శుభ్ మాన్ గిల్ 13, అభిషేక్ శర్మ 14 పరుగులు చేసి అవుటయ్యారు. కెప్టెన్ సికిందర్ రజా 1, రిచర్డ్ ఎంగరావా 1, బ్లెస్సింగ్ ముజరబాని 1 వికెట్ తీశారు.ొుదటి ఓవర్లో తొలి రెండు బంతుల్లో రెండు సిక్స్ లు కొట్టి ఊపుమీదున్నట్టు కనిపించిన జైస్వాల్ అదే ఓవర్లో అవుటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన అభిషేక్ శర్మ కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయాడు. ఆ తర్వాతి ఓవర్లోనే గిల్ కూడా అవుట్ కావడంతో టీమిండియా మూడో వికెట్ కోల్పోయింది. ప్రస్తుతం సంజు శాంసన్, రియాన్ పరాగ్ క్రీజులో ఉన్నారు.

## రుహానీ శర్మ మెస్మరైజింగ్ ఫోటోషూట్



# అంజలికి అదృష్టం కలిసి వస్తుందా..?



2006 లో ఫోటో సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన రాజోలు అమ్మాయి అంజలి ఆ సినిమా తర్వాత తమిళంలో వరుస సినిమాలు చేసి మెప్పించింది. తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో నటించిన తర్వాత మళ్లీ 2013లో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాతో తెలుగులో చేసింది. ఆ సినిమాలో సీత పాత్రకు అంజలి అభినయం ప్రేక్షకులను బాగా మెప్పించింది. ఆ తర్వాత రవితేజ బలుపు చేసిన అంజలి ఆ సినిమాతో కూడా హిట్ అందుకుంది. తెలుగులో చేస్తూనే తమిళంలో కూడా నటిస్తూ వచ్చింది అంజలి. 2014లో గీతాంజలి సినిమాలో నటించిన అంజలి ఆ సినిమాతో హిట్ అందుకుంది. అంతకుముందు మసాలా మూవీలో కూడా చేసింది.

తెలుగులో స్పెషల్ సాంగ్స్ లో కూడా చేస్తూ వచ్చిన అంజలి లేటెస్ట్ గా గీతాంజలి మళ్లీ వచ్చిందితో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 10 ఏళ్ల క్రితం వచ్చిన గీతాంజలి సినిమాకు సీక్వెల్ గా ఈ సినిమా వస్తుంది. కోనా వెంకట్ నిర్మించిన ఈ సినిమాలో అందులో నటించిన వారంతా ఈ సినిమాలో ఉన్నారు. ఈ సినిమా ప్రచార చిత్రాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. త్వరలో రిలీజ్ కాబోతున్న ఈ సినిమాపై అంజలి భారీ హోప్స్ పెట్టుకుంది. అంజలి నటించిన 50వ సినిమాగా గీతాంజలి మళ్లీ వచ్చింది క్రేజ్ తెచ్చుకుంది. అయితే ఈ సినిమాతో పాటుగా విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో కూడా ఛాన్స్ అందుకుంది అంజలి. ఆ సినిమాతో కూడా అమ్మడు మరోసారి ప్రేక్షకుల దగ్గరకు చేరే అవకాశం ఉంటుంది. వీటితో పాటుగా రాం చరణ్ గేమ్ చేంజర్ లో కూడా అంజలి ఛాన్స్ అందుకుంది. తెలుగు అమ్మాయిగా ముందు తమిళంలో సత్తా చాటిన అంజలి మళ్లీ ఇప్పుడు వరుస తెలుగు సినిమాలతో తిరిగి ఫాం లోకి వస్తుంది. తనదైన శైలిలో నటిస్తూ మెప్పిస్తున్న అంజలి సరైన సినిమా పడితే మళ్లీ తన సత్తా చాటుతుందని ప్రూవ్ చేస్తుంది.

మరి రాబోతున్న అంజలి సినిమాలు ఆమె కెరీర్ కు ఎంత హెల్ప్ అవుతాయన్నది చూడాలి. హర్రర్ థ్రిల్లర్ జోనర్ లో ఎంటర్టైనర్ గా రాబోతున్న గీతాంజలి మళ్లీ వచ్చింది సినిమా మరోసారి ప్రేక్షకులను నవ్విస్తూ భయపెట్టించేందుకు వస్తుంది. ఈ సినిమా ట్రైలర్ తోనే సినిమాపై హైప్ ఏర్పడేలా చేశారు మేకర్స్. గీతాంజలి హిట్ అంజలి కెరీర్ కి హెల్ప్ అవ్వగా 10 ఏళ్ల తర్వాత గీతాంజలి మళ్లీ వచ్చింది ఈ సీక్వెల్ మరోసారి అంజలికి బూస్టింగ్ ఇస్తుందేమో చూడాలి.

## ప్రతి ఫ్రేమ్‌లో రష్మీ గౌతమ్ ఆకర్షణ



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com